



# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 312 ఎడిటర్: కె.యువరాజ్ శనివారం 22-8-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు





**- రేవంత్ పర్యటనకు పొలిటికల్ క్లియరెన్స్ ఇవ్వని కేంద్రం - 23న అమెరికాకు బదులు హైదరాబాద్‌కు రేవంత్**

**హైదరాబాద్, ఆగస్టు 21 (వన్ నేషన్):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన రద్దయింది. ఆయన బ్రిటన్ పర్యటనకు అనుమతులు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం అమెరికా పర్యటనకు మాత్రం ఇవ్వడానికి నిరాకరించింది. దీంతో ప్రస్తుతం లండన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని గౌరవిస్తూ తన అమెరికా పర్యటనను రద్దు చేసుకున్నారు. వాస్తవానికి ఈ నెల 21 నుంచి 29 వరకు రేవంత్‌రెడ్డి బ్రిటన్, అమెరికా దేశాల్లో అంతర్జాతీయ వర్సిటీలతో ఒప్పందాల కోసం పర్యటన పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయా దేశాల్లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనకు అనుమతులు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి కార్యాలయం ప్రతిపాదనలు పంపింది. తొలుత రేవంత్‌రెడ్డి బ్రిటన్ పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. సాధారణంగా రాష్ట్రాల ముఖ్యమంత్రుల పర్యటనలకు కేంద్ర ప్రభుత్వం తేలికగానే అనుమతులు మంజూరు చేస్తూ ఉంటుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఇదే భావనతో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం రాత్రి లండన్ పర్యటనకు బయలుదేరి వెళ్లిపోయారు. ఇంతలో కేంద్ర ప్రభుత్వం అమెరికా పర్యటనకు పొలిటికల్ క్లియరెన్స్‌ను నిరాకరించింది. బ్రిటన్ పర్యటనకు అనుమతినిచ్చి అమెరికా పర్యటనకు నిరాకరించడంపై ముఖ్యమంత్రి విస్మయం వ్యక్తం చేశారు. ఈ నెల 23న లండన్ నుంచి బోస్టన్‌కు వెళ్లాల్సిన ముఖ్యమంత్రి తాజా పరిస్థితుల నేపథ్యంలో హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు. సీఎం అమెరికా పర్యటనకు అనుమతిని నిరాకరించడం పైన కేంద్ర విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ శుక్రవారం ఢిల్లీలో వివరణ ఇచ్చారు. రేవంత్ బ్రిటన్ పర్యటనకు అనుమతిని ఇచ్చామని వెల్లడించిన ఆయన.. అమెరికా పర్యటనకు మాత్రం అనుమతి నిరాకరించినట్లు చెప్పారు. "ముఖ్యమంత్రులు, ఇతర ప్రముఖుల విదేశీ పర్యటనలకు పొలిటికల్ క్లియరెన్స్ ఇచ్చే ముందు కేంద్ర విదేశాంగ శాఖ ఆయా పర్యటనలను పరిశీలిస్తుంది. ప్రతిపాదిత కార్యక్రమాలు వారు నిర్వహిస్తున్న పదవికి, పర్యటన ఉద్దేశానికి తగిన విధంగా ఉండాలి. అమెరికా పర్యటన కార్యక్రమం ఆ ప్రమాణాలకు అనుగుణంగా లేదని భావించాం. అందుకే పొలిటికల్ క్లియరెన్స్ నిరాకరించాం" అని వివరించారు.

## సోమాజిగూడలో మలబార్ గోల్డ్ & డైమండ్స్ పునరుద్ధరించిన షోరూమ్ ప్రారంభం

**- ఆధునిక డిజైన్లతో విస్తృత ఆభరణాల కలెక్షన్.. వినియోగదారులకు మరింత మెరుగైన షాపింగ్ అనుభవం**




**హైదరాబాద్, ఆగస్టు 21 (వన్‌నేషన్):** ప్రపంచంలోని ప్రముఖ ఆభరణాల రిటైలర్లలో ఒకటైన మలబార్ గోల్డ్ & డైమండ్స్ హైదరాబాద్‌లో తన రిటైల్ ఉనికిని మరింత బలోపేతం చేసింది. సోమాజిగూడలోని సంస్థ షోరూమ్‌ను ఆధునిక సౌకర్యాలు,ఆకర్షణీయమైన ఇంటీరియర్‌తో పునరుద్ధరించి శుక్రవారం ఘనంగా ఆవిష్కరించింది. 'సోమాజిగూడ గ్రాండర్ ద్యాన్ ఎవర్ -- ఎ ల్యాండ్‌మార్క్ రీఇమాజిన్డ్' అనే కాన్సెప్ట్‌తో పునరుద్ధరించిన ఈ షోరూమ్‌లో బంగారం, వజ్రాలు, ప్లాటినం, రత్నాలు, వెండి ఆభరణాల విస్తృత కలెక్షన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు.పునరుద్ధరించిన షోరూమ్‌ను ప్రముఖ నటి శ్రీనిధి శెట్టి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, మలబార్ గోల్డ్ & డైమండ్స్ మేనేజింగ్ డైరెక్టర్ (ఇండియా ఆపరేషన్స్) ఆషేర్ ఓ, హెడ్--రిటైల్ ఆపరేషన్స్ (రెస్ట్ ఆఫ్ ఇండియా) సిరాజ్ పి.కె. ప్రారంభించారు. కార్యక్రమంలో జోనల్ హెడ్--హైదరాబాద్ షరీజ్ కె, జోనల్ హెడ్--రెస్ట్ ఆఫ్ తెలంగాణ పానిబ్ కె, షోరూమ్ హెడ్--సోమాజిగూడ మొహమ్మద్ అలీ రెజయి ఎ, సంస్థ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు, ప్రముఖ అతిథులు, వినియోగదారులు పాల్గొన్నారు.సంప్రదాయం నుంచి సమకాలీన డిజైన్ల వరకు..మారుతున్న వినియోగదారుల అభిరుచులు, జీవనశైలి, ఫ్యాషన్ ట్రెండ్లకు అనుగుణంగా సోమాజిగూడ షోరూమ్‌ను తీర్చిదిద్దినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. సంప్రదాయ కళాత్మకతకు ఆధునిక డిజైన్లను జోడిస్తూ బ్రైడల్, ఫెస్టివ్, ట్రెడిషనల్, కాంటెంపరరీ, రోజువారీ వినియోగ ఆభరణాలు అందుబాటులో ఉంచారు. ప్రత్యేకంగా రోజువారీ వినియోగానికి అనువైన తేలికపాటి ఆభరణాలకు ప్రాధాన్యం ఇచ్చారు. ఆధునిక జీవనశైలికి సరిపోయేలా సౌకర్యవంతంగా ధరించగలిగే, వివిధ సందర్భాల్లో ఉపయోగించుకునే జ్యువెలరీని విస్తృతంగా అందిస్తున్నారు. యువత, ముఖ్యంగా Gen Z అభిరుచులను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత

4లో

## రుచికరమైన టీ.. నోరూరించే వంటకాలు..

**- ఆస్టోరియా రెస్టారెంట్‌లో విభిన్న రుచుల విందు - భారతీయ, చైనీస్, మండి, తందూరి వంటకాలతో పాటు ఇరానీ చాయ్ ప్రత్యేక ఆకర్షణ**




**హైదరాబాద్, ఆగస్టు 21 (వన్‌నేషన్):** నగరవాసులకు రుచికరమైన ఆహారాన్ని అందించాలనే లక్ష్యంతో ఆస్టోరియా రెస్టారెంట్ సరికొత్త కాన్సెప్ట్ డైనింగ్‌తో ఆహార ప్రియులను ఆకట్టుకుంటోంది. భారతీయ, చైనీస్ వంటకాలతో పాటు మండి, తందూరి, బిర్యానీ, టిఫిన్స్, స్నాక్స్, ఇరానియన్ చాయ్ తదితర విభిన్న రుచులను ఒకే వేదికపై అందిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందుతోంది. ఆర్బీఐ సఫాబాద్ ఎదురుగా, లక్డీకాపూల్, హైదరాబాద్లో ఉన్న ఆస్టోరియా రెస్టారెంట్‌లో ఉదయం అల్పాహారం నుంచి రాత్రి వరకు వివిధ రకాల ఆహార పదార్థాలు అందుబాటులో ఉంటాయి. ముఖ్యంగా ఇడ్లీ, దోస, ఉతప్ప, పెసరట్టు వంటి సంప్రదాయ దక్షిణ భారత టిఫిన్లతో పాటు టీ, కాఫీ, వివిధ రకాల పానీయాలను అందిస్తున్నారు.

### ఇరానీ చాయ్.. బన్ మస్కా ప్రత్యేక ఆకర్షణ

హైదరాబాద్‌కు ప్రత్యేకమైన ఇరానియన్ చాయ్ రుచిని ఆస్టోరియా రెస్టారెంట్‌లో ఆస్వాదించవచ్చు. సింగిల్ చాయ్‌తో పాటు జఫ్రానీ చాయ్, మలై చాయ్, గ్రీన్ టీ, బ్లాక్ టీ, లెమన్ టీ వంటి పలు రకాల టీలు అందుబాటులో ఉన్నాయి.టీతో పాటు హైదరాబాద్ వాసులకు ఎంతో ఇష్టమైన బన్ మస్కా, ఉస్మానియా బిస్కెట్, ఖారా బిస్కెట్, బాదం బిస్కెట్, ఫ్రూట్ కుకీ, కొబ్బరి బిస్కెట్ వంటి స్నాక్స్‌ను కూడా అందిస్తున్నారు. తక్కువ ధరల్లో టీ, స్నాక్స్ లభించడంతో విద్యార్థులు, ఉద్యోగులు, స్థానికులు సైతం ఇక్కడికి వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారని నిర్వాహకులు తెలిపారు. స్నాక్స్ నుంచి శాండ్‌విచ్‌లు, రోల్స్ వరకుఆస్టోరియా రెస్టారెంట్‌లో టీతో పాటు వివిధ రకాల స్నాక్స్ అందుబాటులో ఉన్నాయి. ఆలూ సమోసా, వెజ్ పఫ్, చికెన్ పఫ్, పనీర్ పఫ్ వంటి పదార్థాలతో పాటు

2లో

## నేడు కేరళకు పవన్ కల్యాణ్



**అమరావతి, ఆగస్టు 21 (వన్‌నేషన్):** వైద్యుల సూచనల మేరకు ప్రత్యేక ఆయుర్వేద చికిత్స కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శనివారం కేరళ రాష్ట్రానికి వెళ్లనున్నారు. ఇటీవల ముంబైలో కుడిభుజం రోటేటర్ కఫ్ గాయానికి ఆయన శస్త్ర చికిత్స చేయించుకున్నారు. అనంతరం వైద్యులు రెండు నెలల పాటు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. కానీ పాలనా బాధ్యతల దృష్ట్యా ఆయన వారం రోజుల్లోనే క్యాంపు కార్యాలయానికి అందుబాటులోకి వచ్చారు. శాఖాపరమైన విధి నిర్వహణ, విశ్రాంతి లోపం కారణం శస్త్ర చికిత్స చేయించుకున్న భుజం భాగంలో వాపు పెరిగింది. దాంతోపాటు తీవ్రమైన జ్వరం రావడంతో ఇబ్బందిపడ్డారు. వైద్యుల సూచనల మేరకు తదుపరి చికిత్సలో భాగంగా ఆయుర్వేద థెరఫీ చేయించుకోవాలని నిర్ణయించారు.




# 22(ఎ) నుంచి ఆల్విన్ కాలనీ విముక్తి..

**- రిజిస్ట్రేషన్ లకు మార్గం సుగమం -కలెక్టర్, సబ్ రిజిస్ట్రార్‌లను కలిసిన ఆల్విన్ కాలనీ ఫేజ్-2 ప్రతినిధులు - అసోసియేషన్ 'ఎన్‌వోసీ' ( ఎన్ ఓ సి) ఆధారంగానే రిజిస్ట్రేషన్లు చేయాలని విజ్ఞప్తి - కబ్జాదారుల రిజిస్ట్రేషన్లను అడ్డుకుంటామని అధికారుల హామీ**

**కూకట్‌పల్లి ప్రతినిధి, ఆగస్టు 21 (వన్‌నేషన్):** కూకట్‌పల్లి పరిధిలోని ఆల్విన్ కాలనీ మరియు ఆస్బెస్టాస్ కాలనీలను రిజిస్ట్రేషన్ల నిషేధిత 22(ఎ) జాబితా నుంచి మినహాయిస్తున్నట్లు ప్రభుత్వ ఆదేశాలు వెలువడ్డాయని ఆల్విన్ కాలనీ ఫేజ్-2 సంక్షేమ సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ అంశంపై కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ మరియు సబ్ రిజిస్ట్రార్‌లను స్వయంగా కలిసి క్షేత్రస్థాయి పరిస్థితులు, గతంలో ప్రభుత్వం జారీ చేసిన జీవోల వివరాలను వివరించారు. దీంతో కాలనీల వాస్తవ నివాసితుల ఇళ్ల రిజిస్ట్రేషన్లకు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయని పేర్కొన్నారు.

### కబ్జాదారులకు చెక్ -- అసోసియేషన్ ఎన్‌వోసీ తప్పనిసరి:

ఇదే క్రమంలో సంబంధిత సర్వే నంబర్ 336 పరిధిలో అక్రమ ఆక్రమణలు, కబ్జాలకు పాల్పడే వ్యక్తులు దొడ్డిదారిన రిజిస్ట్రేషన్లు చేసుకోకుండా నిషేధాన్ని కచ్చితంగా కొనసాగించాలని ప్రతినిధులు సబ్ రిజిస్ట్రార్‌ను కోరారు. కాలనీలో రిజిస్ట్రేషన్ జరిగే ప్రతి సందర్భంలోనూ స్థానిక అసోసియేషన్ జారీ చేసే నిరభ్యంతర ధృవీకరణ పత్రం ( ఎన్ ఓ సి) పరిశీలించిన తర్వాతే ప్రక్రియ పూర్తి చేయాలి. నకిలీ పత్రాలతో ప్రభుత్వ లేదా ప్రైవేట్ స్థలాలను రిజిస్టర్ చేసుకునే యత్నాలను పూర్తిగా నిలువరించాలి. కాలనీ ప్రతినిధుల విజ్ఞప్తిపై సబ్ రిజిస్ట్రార్ సానుకూలంగా స్పందిస్తూ అర్హులైన కాలనీవాసులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని, అదే సమయంలో నిబంధనలకు విరుద్ధంగా కబ్జాదారులు చేసే ఎలాంటి రిజిస్ట్రేషన్లను అనుమతించబోమని స్పష్టం చేశారు. స్థానికులు తప్పుడు ప్రచారాలు నమ్మి ఆందోళన చెందవద్దని అసోసియేషన్ ప్రతినిధులు కృష్ణారావు, కట్టా శ్రీనివాసరావు, కొండారెడ్డి, స్వరాజ్యం మరియు డి. శ్రీనివాస్ సూచించారు.

# నూతనంగా ప్రారంభించిన న్యూ గీత్ సంగీత్ బ్యానర్

**- స్వర శ్రీ డాక్టర్ కొండలరావు ని ఘనంగా సత్కరించిన న్యూ గీత సంగీత్ సంస్థ ఆర్గనైజర్స్ - అభినందనలు తెలియజేసి టీవీ ఆర్టిస్ట్ బిఎస్ఎన్ఎల్ ప్రసాద్,స్వర శ్రీ, గాయని గాయకులు**



**కూకట్‌పల్లి ప్రతినిధి, ఆగస్టు 21 (వన్‌నేషన్):** హైదరాబాద్ కూకట్పల్లి మెట్రో స్టేషన్ పక్కన ప్రకాస్ స్టూడియో లో గురువారం సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 9:30 వరకు జరిగిన సంగీత విభా వారి కార్యక్రమంలో సమస్త అధ్యక్షులు శ్రీమతి సరస్వతిదేవి ఆర్గనైజర్ గౌరీ శంకర్ అధ్యక్షతన ఎంతో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రముఖ టీవీ యాక్టర్ సింగర్ బిఎస్ఎన్ఎల్ ప్రసాద్ అమృత శ్రీ వర్షిని సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు సీనియర్ గాయకులు, సీనియర్ జర్నలిస్ట్ స్వర శ్రీ డాక్టర్ కొండలరావు పాల్గొన్నారు. సంస్థ అధ్యక్షులు ఫౌండర్ శ్రీమతి సరస్వతిదేవి మాట్లాడుతూ ఈ కార్యక్రమా న్ని ఇంత విజయవంతం చేసిన అతిథులకు గాయని గాయకుడు ప్రేక్షకులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. గాయకుడు స్వర శ్రీ మాట్లాడుతూ ఈరోజే నూతనంగా ఆవిష్కరించబడిన సంస్థ దినదిన అభివృద్ధి చెంది నూతన గాయనీ గాయకుల అవకాశాలు కల్పిస్తూ ముందుకు సాగిపోవాలని సంస్థ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. సంస్థ అధ్యక్షులు గాయని గాయకులకు ముఖ్య అతిథులకు శాలువ సన్మానం తో పాటుగా జ్ఞాపికను బహుకరించి సత్కరించారు ఈ కార్యక్రమంలో కొసమెరుపుగా గాయకుడు ట్రాక్ లైవ్ ప్రొవైడర్ మెలోడీ కింగ్ మెట్టు మనోహర్ పాడిన ఏకగలగీతం తలుకుమన్నది కులుకుల తర ఏక గల గీతం శ్రోతలను ఉర్రూతలూగించింది హాలు మొత్తం చప్పట్లతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో ఫోక్ సింగర్ రామసుబ్బారెడ్డి జాను మ్యూజిక్ టీచర్ దయామని డాక్టర్ రాజేశ్వరి శ్రీధర్ అనిత రేణుక హిందీ సింగర్ సుదర్శన్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# హైదరాబాద్‌లో ఈవీ జోరును మరింత పెంచిన అల్ట్రావైలెట్

**మూడో ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ప్రారంభం**



**హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో కొత్తగా ప్రారంభించిన యూవీ స్పేస్ స్టేషన్ ద్వారా ఎక్స్-47 క్రాస్‌ఓవర్ మరియు ఎఫ్77 ఎలక్ట్రిక్ బైకులు ఇప్పుడు అమ్మకానికి అందుబాటులో ఉన్నాయి. హైదరాబాద్‌లో మూడో యూవీ స్పేస్ స్టేషన్‌ను ప్రారంభించడం ద్వారా అల్ట్రావైలెట్ దేశవ్యాప్త విస్తరణను మరింత వేగవంతం చేసింది. దీంతో దేశవ్యాప్తంగా 35 నగరాల్లో కంపెనీ తన పట్టును మరింత బలోపేతం చేసుకుంది. వినియోగదారులకు చేరువ: వాహన ప్రియులకు అద్భుతమైన మరియు ప్రత్యక్ష బ్రాండ్ అనుభవాన్ని అందిస్తుంది. వ్యక్తీకరించిన టెస్ట్ రైడ్స్: వినియోగదారుల ప్రాధాన్యతలకు అనుగుణంగా ప్రత్యేక టెస్ట్ రైడ్ అవకాశాలను ఈ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ కల్పిస్తుంది.**

**హైదరాబాద్, ఆగస్టు 21 (వన్‌నేషన్):** జాతీయ విస్తరణ ప్రణాళికలో భాగంగా రిటైల్ మరియు సేవా నెట్‌వర్క్‌ను విస్తరించే దిశగా అల్ట్రావైలెట్ ఇవాళ హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో సరికొత్త 'యూవీ స్పేస్ స్టేషన్'ను ప్రారంభించినట్లు ప్రకటించింది. దేశవ్యాప్తంగా ఈవీల వినియోగాన్ని పెంచేందుకు ఇటీవల చేపట్టిన 'కిల్ ది పెట్రోల్ బిల్' కార్యక్రమం, భారతదేశంలో టైప్ 6 ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను విస్తరించడానికి బోల్ట్.ఎర్త్ (Bolt. Earth)తో కుదుర్చుకున్న భాగస్వామ్య ప్రకటన మరియు 'బ్యాటరీ ఫ్లెక్స్' (BaaS) ప్రోగ్రామ్ వంటి వరుస కీలక మైలురాళ్ల తర్వాత ఈ కేంద్రం ప్రారంభమైంది. ఇది ఒక సమగ్రమైన ఎలక్ట్రిక్ మొబిలిటీ వ్యవస్థను రూపొందించడంపై అల్ట్రావైలెట్ దృష్టిని మరింత స్పష్టం చేస్తోంది. ఈ నూతన ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌తో కంపెనీ మహారాష్ట్ర అంతటా తన పెర్ఫార్మెన్స్ ఎలక్ట్రిక్ మోటార్‌సైకిళ్లను వినియోగదారులకు మరింత చేరువ చేయడంతో పాటు, దేశవ్యాప్తంగా తన ఉనికిని మరింత బలోపేతం చేసుకుంటోంది.

డీలర్ భాగస్వామి అయిన ఎం/ఎస్ ప్రోగ్రెసివ్ ఆటోక్రాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్‌తో(M/s. Progressive Autocraft Private Limited) కలిసి ఏర్పాటు చేసిన ఈ కొత్త యూవీ స్పేస్ స్టేషన్, అల్ట్రావైలెట్ పెర్ఫార్మెన్స్ మోటార్ సైకిళ్లయిన ఎక్స్-47 క్రాస్‌ఓవర్ మరియు ఎఫ్77లను పరిశీలించడానికి వినియోగదా రులకు ఒక సమగ్రమైన అనుభవాన్ని అందిస్తుంది. ఈ యూవీ స్పేస్ స్టేషన్ టెస్ట్ రైడ్ అనుభవం, విక్రయాలు, మోటార్‌సైకిల్ ఉపకరణాలు మరియు సంబంధిత వస్తువులతో కూడిన ప్రత్యక్ష బ్రాండ్ అనుభవాన్ని అందించేలా రూపొందించబడింది. ఈ ఉత్పత్తులు 40.2 హెచ్‌పీ పవర్ మరియు 100 Nm టార్క్‌ను అందించే పవర్‌ట్రెయిన్‌తో ఎలక్ట్రిక్ పనితీరును సరికొత్తగా నిర్వచిస్తున్నాయి. కేవలం 2.8 సెకన్లలోనే గంటకు 0 నుంచి 60 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటాయి. 10.3 కిలోవాట్ అవర్ (kWh) బ్యాటరీతో కూడిన ఇవి, ఒక్కసారి ఛార్జ్ చేస్తే 323 కిలోమీటర్ల ఐడీసీ రేంజ్‌ను అందిస్తాయి.

ఈ ప్రారంభోత్సవంపై అల్ట్రావైలెట్ సీఈవో మరియు కో-ఫౌండర్ నారాయణ్ సుబ్రమణ్యం మాట్లాడుతూ, "హైదరాబాద్ ఒక సజీవమైన ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థ మరియు ముందుచూపున్న ప్రతిభతో భారతదేశ టాప్ టెక్నాలజీ హబ్‌లలో ఒకటిగా నిలిచింది. ప్రగతిశీల ఆలోచనా విధానం అల్ట్రావైలెట్ ఆశయాలతో సహజంగానే సరిపోలుతుంది. నగరంలో మేం చూస్తున్న బలమైన అమ్మకాల జోరు మరియు పెరుగుతున్న రైడర్ల కమ్యూనిటీలో ఇది స్పష్టంగా కనిపిస్తోంది. మా ప్రస్తుత డీలర్ భాగస్వామి ఈ కొత్త ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌తో మరింత విస్తరించడం మాకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తోంది. ఇది అల్ట్రావైలెట్ వృద్ధి ప్రయాణం మరియు ఉత్పత్తులపై వారికి ఉన్న నమ్మకానికి స్పష్టమైన నిదర్శనం. ఈ కేంద్రం ప్రారంభంతో అల్ట్రావైలెట్ హైదరాబాద్‌లోని వినియోగదారులకు మరింత చేరువైంది. ఇది వారికి మరింత సమర్థంగా సేవలు అందించడానికి తోడ్పడటమే కాకుండా, నగరవ్యాప్తంగా మరింత విస్తృతమైన, బలమైన మరియు ఉత్సాహవంతమైన రైడర్ల కమ్యూనిటీకి పునాది వేస్తుంది" అని పేర్కొన్నారు. కూకట్‌పల్లిలోని యూవీ స్పేస్ స్టేషన్ చిరునామా: TNR patel Plaza, మూసాపేట్ రోడ్, ఎస్పీ నగర్, భరత్ నగర్, మూసాపేట్, హైదరాబాద్, తెలంగాణ 500018.

# రుచికరమైన టీ.. నోరూరించే వంటకాలు..

(1వ పేజీ తరువాయి)

వెజ్ శాండ్‌విచ్, పనీర్ శాండ్‌విచ్, వెజ్ రోల్, పనీర్ రోల్, చికెన్ రోల్ వంటి రుచికరమైన ఆహార పదార్థాలను అందిస్తున్నారు.కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి తేలికపాటి స్నాక్స్ ఆస్వాదించేందుకు, అలాగే టీతో కొద్దిసేపురిలాక్స్‌అయ్యేందుకురెస్టారెంట్‌లోఅనుకూలమైన వాతావరణం కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు.

### భారతీయ రుచుల నుంచి చైనీస్ వరకు..

టిఫిన్లు, టీ, స్నాక్స్‌కే పరిమితం కాకుండా ఆస్టోరియా రెస్టారెంట్‌లో భారతీయ, చైనీస్ వంటకాలతో పాటు మండి, తందూరి, బిర్యానీ వంటి ప్రత్యేక వంటకాలు కూడా అందుబాటులో ఉన్నాయి. విభిన్న ప్రాంతాల ఆహార రుచులను ఒకే చోట అందించాలనే ఉద్దేశంతో మెనూను రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు. మసాలా రుచులు ఇష్టపడే వారికి బిర్యానీ, తందూరి వంటకాలు, అరేబియన్ రుచులను కోరుకునే వారికి మండి, చైనీస్ ఫుడ్ ఇష్టపడేవారికి ప్రత్యేక చైనీస్ వంటకాలు అందుబాటులో ఉండేలా మెనూను రూపొందించారు.మంచి టీ.. మంచి ఆహారం.. మంచి మూడ్నంచి టీ.. మంచి ఆహారం.. మంచి మూడ్" అనే కాన్సెప్ట్‌తో ఆస్టోరియా రెస్టారెంట్ ఆహార ప్రియులను ఆకట్టుకుంటోంది. ఉదయం టిఫిన్ నుంచి సాయంత్రం టీ, స్నాక్స్, రాత్రి భోజనం వరకు రోజంతా వివిధ రకాల ఆహార పదార్థాలను అందించడం రెస్టారెంట్ ప్రత్యేకతగా నిలుస్తోంది.నాణ్యత, రుచి, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ వినియోగదారులకు మంచి భోజన అనుభూతిని అందించడమే తమ లక్ష్యమని ఆస్టోరియా రెస్టారెంట్ యజమాని అఫాన్ తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే ధరల్లో రుచికరమైన ఆహారాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.

### లక్డీకాపూల్‌లో ఆహార ప్రియులకు కొత్త చిరునామా

నగరంలోని రద్దీ ప్రాంతమైన లక్డీకాపూల్‌లో, ఆర్టీఏ సఫాబాద్ ఎదురుగా ఆస్టోరియా రెస్టారెంట్ ఉండటంతో ఉద్యోగులు, విద్యార్థులు, ప్రయాణికులు, స్థానికులకు సులభంగా చేరుకునే అవకాశం ఉంది. ప్రత్యేకంగా ఇరానీ చాయ్, బన్ మస్కా బిస్కెట్లు, స్నాక్స్‌తో పాటు టిఫిన్లు, బిర్యానీ, మండి, తందూరి, భారతీయ, చైనీస్ వంటకాలను ఒకే చోట అందించడం రెస్టారెంట్ ప్రత్యేకతగా నిలుస్తోంది.విభిన్న రుచులను ఆస్వాదించాలనుకునే ఆహార ప్రియులకు ఆస్టోరియా రెస్టారెంట్ ఒక కొత్త డైనింగ్ గమ్యస్థానంగా నిలుస్తోంది.

## ప్రైవేట్ ప్రిన్స్‌పాల్ కె. రూపా రెడ్డి హత్యను నిరసిస్తూ

# గతంలో అన్నీ ప్రభుత్వ పాఠశాలలే ఉండేవి...

**హైదరాబాద్, ఆగస్టు 21 (వన్‌నేషన్):** ఆ రోజుల్లో ఉపాధ్యాయులకు మాటలకు చాలా ఉండేది. పిల్లల క్రమశిక్షణ విషయంలో ఉపాధ్యాయులు దండించినా పిల్లలన వెనుకేసుకొచ్చేవారు కాదు.

ప్రస్తుత రోజుల్లో పాఠశాలలను నడపడం చాలా క్లిష్టంగా మారింది. కారణం చిన్న కుటుంబ వ్యవస్థ, ఒక్కరు లేదా ఇద్దరు పిల్లలు ఉన్న తల్లిదండ్రులు తాము పొందని విద్యను, ఎంతో ఆశతో తాము పొందని విద్యను తమ పిల్లలకు అందించి విద్యావంతులుగా చేయడానికి ఎంతో వ్యయప్రయాసాలకైనా వెనుకాడడం లేదు. తల్లిదండ్రులు పిల్లలను అతి గారాబం చేయడం, మొబైల్ వినియోగంలో కట్టడి చేయలేకపోవడం, కొన్ని విషయాల్లో పిల్లలు టీచర్ల పై చెప్పే కల్పితాలను నిజమని నమ్మి పాఠశాలకు వచ్చి అశాంతి ని సృష్టిస్తున్నారు. కొన్ని సార్లు తల్లి దండ్రుల సంఘాల మద్దతు కూడ గట్టుకొని పాఠశాల యాజమాన్యాలనుండి డబ్బు డిమాండ్ చేయడం, మీడియాను పిలుస్తామని, పోలీస్‌లకు ఫిర్యాదు చేస్తా మని దౌర్జన్యంతో బెదిరింపులకు పాల్పడడం ఇతరత్రా ఎన్నో సమస్యలకు కారకాలవుతున్నారు. పాఠశాల ప్రశాంత




వాతావరణం చెడగొడుతున్నారు.

క్రమశిక్షణ మొదట ఇంటి నుండే మొదలు కావాలి, కాని అది కొరవడుతుంది. పాఠశాల యాజమాన్యాలు నైతిక భాధ్యతతో నిర్వహిస్తున్నప్పటికి ఇలాంటి చర్యల వల్ల పుడు ఏమవుతుందో అనే అభద్రతా యాజమాన్యాలను పీడిస్తుంది. పిల్లల ఇలాంటి చర్యల వల్ల తల్లిదండ్రులను నిద్రలేని రాత్రులకు గురిచేస్తున్నాయి.

# పునరుద్ధరించిన ఖేలో ఇండియా పథకానికి మద్దతు తెలిపిన ఒలింపియన్ జ్వాలా గుత్తా

**– క్రీడారంగాన్ని మార్చే ఈ పథకం ఎప్పుడో రావాల్సింది: జ్వాలా గుత్తా – 2026 – 31 సంవత్సరాల కాలానికి పునరుద్ధరించిన పథకానికి గతంలో కంటే 8 రెట్లు అదనంగా రూ.29,054 కోట్ల నిధుల కేటాయింపు – ఈ పథకం ద్వారా మద్దతు పొందే క్రీడాకారుల సంఖ్యను 10 రెట్లు పెంచాలని లక్ష్యం – కేంద్ర, రాష్ట్రాల భాగస్వామ్య నమూనాగా ఖేలో ఇండియా పథకం – క్రీడాకారులను కిందిస్థాయి నుంచి ఉన్నత స్థాయికి తీర్చిదిద్దే ప్రక్రియకు అనుగుణంగా నిధుల కేటాయింపు – పునరుద్ధరించిన పథకం కింద 30 క్రీడాంశాల్లో 10,000 మంది ఖేలో ఇండియా అథ్లెట్లకూ, 20,000 మంది ఖేలో ఇండియా వర్ధమాన అథ్లెట్లకూ ప్రోత్సాహం**







హైదరాబాద్, ఆగస్టు 21 (వన్‌నేషన్): పునరుద్ధరించిన ఖేలో ఇండియా పథకం భారత క్రీడారంగం రూపురేఖలను మార్చే సామర్థ్యం కలిగి ఉందని రెండుసార్లు ఒలింపిక్స్‌లో పాల్గొన్న (2012 లండన్, 2016 రియో) క్రీడాకారిణి, ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పతక విజేత జ్వాలా గుత్తా అన్నారు. హైదరాబాద్ లో ఈ రోజు మీడియాతో మాట్లాడుతూ, ఈ పథకం క్రీడారంగంలో పెనుమార్పు తీసుకొచ్చే గేమ్ చేంజర్‌గా నిలుస్తుందని, చాలా కాలం క్రితమే ఈ పథకం రావాల్సిందని ఆమె పేర్కొన్నారు.

జ్వాలా గుత్తాతో పాటు తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (ఎస్ఏటీఎస్) వైస్ చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏ. సోనిబాలా దేవి, బెంగళూరులోని భారత క్రీడా ప్రాధికార సంస్థ (ఎస్ఏఐ) ప్రాంతీయ డైరెక్టర్ శ్రీ విష్ణు సుధాకరన్, ఢిల్లీలోని ఎస్ఏఐ డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి ఎస్. హిమబిందు కూడా మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

పెద్ద సంఖ్యలో మీడియా ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశంలో శ్రీమతి హిమ బిందు మాట్లాడుతూ, ఖేలో ఇండియా పథకంలోని కీలక అంశాలను, తెలంగాణ వంటి రాష్ట్రంపై ఈ పథకం చూపించే ప్రభావాన్ని వివరించారు. 2026--31 కాలానికి అమలయ్యే ఈ పథకానికి గత కేటాయింపుతో పోలిస్తే 8 రెట్లు పెంచి రూ.29,054 కోట్లను కేటాయించారు. ఈ పథకం ద్వారా మద్దతు పొందే క్రీడాకారుల సంఖ్యను 10 రెట్లు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

"ఈ పథకం కింద క్రీడల్లో అట్టడుగు స్థాయి నుంచి ఒలింపిక్ స్థాయి ప్రతిభకు చేరుకునేలా సమగ్ర ప్రణాళిక రూపొందించారు. వ్యవస్థలోని లోటుపాట్లను ఈ పథకం పరిష్కరిస్తుంది. కోచ్‌లతో బోర్డును ఏర్పాటు ద్వారా చిన్నారుల క్రీడా ప్రతిభను మరింత మెరుగుపరచేందుకు అవకాశం ఉంటుంది. అకాడమీల వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు, మౌలిక సదుపాయాలు, క్రీడా సాంకేతికతను అభివృద్ధి చేసేందుకు తగినన్ని నిధులు అందుబాటులో ఉన్నాయి" అని శ్రీమతి హిమబిందు తెలిపారు.

తెలంగాణలో క్రీడల అభివృద్ధికి కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ ఇప్పటికే అధిక ప్రాధాన్యత ఇస్తోంది. రాష్ట్రంలో మొత్తం 33 ఖేలో ఇండియా కేంద్రాలను మంజూరు చేశారు. వీటిలో మాజీ ఛాంపియన్ క్రీడాకారులు 601 మందికి పైగా క్రీడాకారులకు శిక్షణ అందిస్తున్నారు. మేడ్చల్ – మల్కాజ్‌గిరిలో ఖేలో ఇండియా స్టేట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కూడా ఇప్పటికే కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఇందులో రోయింగ్, వెయిట్‌లిఫ్టింగ్, ఫెన్సింగ్ తదితర క్రీడాంశాల్లో మొత్తం 254 మంది క్రీడాకారులకు శిక్షణ, ప్రోత్సాహం అందుతోంది. వీరిలో 152 మంది పురుషులు, 102 మంది మహిళా క్రీడాకారులు ఉన్నారు.

రాష్ట్రంలో అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్, షూటింగ్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, సైక్లింగ్, టెన్నిస్, ఫుట్‌బాల్ తదితర క్రీడాంశాల్లో మొత్తం 19 ఖేలో ఇండియా గుర్తింపు పొందిన అకాడమీలను ఏర్పాటు చేసేందుకు నోటిఫై చేశారు. మహిళల కోసం క్రీడల (స్పోర్ట్స్ ఫర్ ఉమెన్) విభాగం కింద తెలంగాణలో 127 అస్మిత లీగ్‌లు నిర్వహించగా, వీటిలో 20,921 మంది మహిళా క్రీడాకారులు పాల్గొన్నారు.

.....గుత్తా ఇలా అన్నారు: "నేను ప్రభుత్వ అండతోనే ఎదిగాను. ప్రభుత్వ మద్దతు లేకుండా ఒక క్రీడాకారిణిగా నేను సాధించినదంతా సాధ్యమయ్యేది కాదు. కొత్త రూపంలోని ఈ ఖేలో ఇండియా పథకం చాలా ఆశాజనకంగా కనిపిస్తోంది. క్షేత్ర స్థాయి నుంచి అభివృద్ధి, సుస్థిరతపై దృష్టి సారించడంతో, పిల్లలను క్రీడలకు పంపడాన్ని తల్లిదండ్రులు చాలా సురక్షితంగా భావిస్తారు. క్రీడలను ప్రోత్సహించడంపై ప్రభుత్వం ఎల్లప్పుడూ శ్రద్ధ వహిస్తూనే ఉంది. ఇది ఈ రంగంపై గణనీయ ప్రభావం చూపుతుంది. దీని ప్రభావం కూడా అపారంగా ఉంటుంది. ఈ పథకంతో అనుబంధం ఉన్నందుకు నేను సంతోషంగా ఉన్నాను" అని అన్నారు.

'ఖేలో ఇండియా ఉత్కృష్ట విద్యాలయాలు', 'ఫీడర్ పాఠశాలలు', 'ఖేలో ఇండియా కేంద్రాలు' ద్వారా ఒక ప్రామాణికమైన, శాస్త్రీయమైన, సాంకేతికతతో కూడిన ప్రతిభా గుర్తింపు వ్యవస్థను ఏర్పాటు చేయడం కేఐఎస్ ప్రధాన లక్ష్యాల్లో ఒకటి. ఈ విధానం 'ఖేలో ఇండియా అథ్లెట్లు', 'వర్ధమాన ఖేలో ఇండియా అథ్లెట్లు' (ఇ-కేఐఏ) అనే విభాగాలను పరిగణనలోకి తీసుకుంటుంది.

కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ, రాష్ట్రాలకు మధ్య సంబంధాన్ని బలోపేతం చేయడంపై కేఐఎస్ ప్రధానంగా దృష్టి సారిస్తోంది. ఈ దార్శనికతలో భాగంగా ఈ ఏడాది చివర్లో ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌ను తెలంగాణ నిర్వహించనుంది. ఖేలో ఇండియా స్కీమ్‌లో ప్రతిభను మెరుగుపరచడం, అథ్లెట్ల నిలుపుదల, అట్టడుగు స్థాయి నుంచి ఉన్నత స్థాయికి పరివర్తన, సంస్కరణ-ఆధారిత విజయాల ఆధారంగా నిధులు అందించే నిబంధనతో... కేంద్ర-రాష్ట్రాల సహకార నమూనా సదుపాయం అందుబాటులో ఉంది.

"తెలంగాణ వంటి రాష్ట్రానికి ఇది ఎంతో ప్రయోజనకరం. ఈ పథకం దీర్ఘకాలిక ప్రణాళికా రచనకు తోడ్పడుతుంది. క్రీడలను ఒక అంశంగా పరిగణించే రాష్ట్రాల విధానంపై ఈ దార్శనికత గణనీయ ప్రభావం చూపుతుంది. క్రీడలను విద్యా విధానంతో అనుసంధానిస్తున్న క్రమంలో, మనం మరింత మెరుగైన ఫలితాలను ఆశించవచ్చు" అని డాక్టర్ సోనిబాలా దేవి అన్నారు.

ఖేలో ఇండియా పథకాన్ని ఇంకా మెరుగుపరుస్తున్నట్లు శ్రీ సుధాకరన్ అన్నారు. "ఈ పథకం ఎలా పనిచేస్తుంది, రాష్ట్రాలు దీనిలోని కీలక అంశాలను ఎలా స్వీకరిస్తాయి అనే విషయాలను కార్యాచరణ మార్గదర్శకాలు వివరిస్తాయి. గతంలో మేం పరిమిత బడ్జెట్లతో 'కేంద్రీకృత' విధానాన్ని అనుసరించేవాళ్లం. ఈ ఖేలో ఇండియా పథకం, భాగస్వాములందరితో జరిపిన విస్తృత చర్చల ఫలితమే. ఇది అందరికీ ప్రయోజనకరం. క్రీడా ఉద్యమాన్ని, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆకాంక్షిస్తున్న 'ఖేలో భారత్ నీతి'ని ప్రోత్సహించే విధంగా బడ్జెట్ కేటాయించారు" అని ఆయన అన్నారు.

# సికింద్రాబాద్‌లో శ్రీమాత ఆరోగ్య ధామం రెండవ శాఖ ప్రారంభం



హైదరాబాద్, ఆగస్టు 21 (వన్‌నేషన్): హైదరాబాద్‌లోని శ్రీమాత ఆరోగ్య ధామం -- మల్టీ స్పెషాలిటీ ఆయుర్వేద హాస్పిటల్స్ తమ రెండవ శాఖను సికింద్రాబాద్‌లో ప్రారంభించింది. ప్రామాణిక ఆయుర్వేద వైద్యాన్ని మరింత విస్తృతంగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంలో భాగంగా ఈ కొత్త కేంద్రాన్ని ప్రారంభించారు. 21 ఆగస్టు 2026 ఉదయం 10:30 గంటలకు ప్రముఖ అతిథులు, వైద్యులు, శ్రేయోభిలాషులు మరియు ఆర్ట్ ఆఫ్ లివింగ్ కుటుంబ సభ్యుల సమక్షంలో ఈ శాఖ ప్రారంభోత్సవం జరిగింది.



సుమారు తొమ్మిది సంవత్సరాల క్రితం గచ్చిబౌలిలో శ్రీమాత ఆరోగ్య ధామం తన ప్రయాణాన్ని ప్రారంభించింది. ప్రామాణిక ఆయుర్వేద వైద్యంతో పాటు శారీరక, మానసిక మరియు భావోద్వేగ ఆరోగ్యాన్ని సమగ్రంగా పరిరక్షించాలనే లక్ష్యంతో సంస్థ ముందుకు సాగుతోంది. ఈ ప్రయాణంలో రోగులు, వైద్యులు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ కుటుంబ సభ్యులు మరియు శ్రేయోభిలాషుల నుంచి లభించిన నమ్మకం, ఆదరణ సంస్థ అభివృద్ధికి ఎంతో దోహదపడింది.

సికింద్రాబాద్ మరియు పరిసర ప్రాంతాల్లోని ప్రజల నుంచి గత కొంతకాలంగా వస్తున్న అభ్యర్థనలు మరియు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ రెండవ శాఖను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కేంద్రంలో ఆయుర్వేద వైద్య సంప్రదింపులు, పంచకర్మ చికిత్సలు, ప్రత్యేక ఆయుర్వేద చికిత్సలు, జీవనశైలి మార్గదర్శకత్వం, యోగా మరియు సమగ్ర ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంటాయి. ప్రతి వ్యక్తి అవసరాలకు అనుగుణంగా వ్యక్తిగత శ్రద్ధతో వైద్య సేవలను అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నారు. ఈ సందర్భంగా శ్రీమాత ఆరోగ్య ధామం నిర్వాహకులు మాట్లాడుతూ, "ఈ రెండవ శాఖ ప్రారంభం కేవలం మా సంస్థ విస్తరణ మాత్రమే కాదు. ఎన్నో సంవత్సరాలుగా మా సేవలను సికింద్రాబాద్ ప్రాంతంలో కూడా అందించాలని కోరుకున్న మా కుటుంబ సభ్యులు, రోగులు మరియు శ్రేయోభిలాషుల ఆకాంక్షకు ఇది ప్రతిరూపం. గత తొమ్మిది సంవత్సరాలుగా లభించిన ప్రేమ, ప్రోత్సాహం మరియు ఆశీస్సులు మాకు మరింత ధైర్యాన్ని ఇచ్చాయి. ప్రామాణిక ఆయుర్వేదం మరియు సమగ్ర ఆరోగ్య సేవల ద్వారా సమాజానికి మరింత సేవ చేయాలనే మా సంకల్పం కొనసాగుతుంది" అని తెలిపారు. ఈ ప్రయాణంలో నిరంతరం స్ఫూర్తిని, ప్రోత్సాహాన్ని మరియు ఆశీస్సులను అందిస్తున్న శ్రీ శ్రీ రవిశంకర్ గురూజీ మరియు ఆర్ట్ ఆఫ్ లివింగ్ కుటుంబానికి శ్రీమాత ఆరోగ్య ధామం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది.

కొత్త శాఖ ద్వారా సికింద్రాబాద్ మరియు పరిసర ప్రాంతాల్లోని మరింత మంది ప్రజలకు ఆయుర్వేద వైద్య సేవలను చేరువ చేయడంతో పాటు, నివారణ, చికిత్స మరియు దీర్ఘకాలిక ఆరోగ్య సంరక్షణలో ఆయుర్వేదం యొక్క ప్రాధాన్యతను ప్రజలకు మరింత చేరువ చేయడం సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. శ్రీమాత ఆరోగ్య ధామం హైదరాబాద్‌లో ఆయుర్వేదం, పంచకర్మ, యోగా మరియు సమగ్ర ఆరోగ్య సేవలను అందిస్తున్న మల్టీ స్పెషాలిటీ ఆయుర్వేద హాస్పిటల్. సికింద్రాబాద్‌లో రెండవ శాఖ ప్రారంభంతో మరింత మందికి ప్రామాణికమైన, కరుణతో కూడిన మరియు సమగ్ర ఆయుర్వేద వైద్య సేవలను అందించేందుకు సంస్థ తన సేవలను విస్తరిస్తోంది.

# ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులుగా నియమితులైన తోట మహేందర్ యాదవ్‌కి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్



కొత్తపేట; ఆగస్టు, 21 (వన్ నేషన్) : నూతనంగా రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులుగా నియమితులైన కొత్తపేట డివిజన్ బీజేపీ నాయకులు శ్రీ తోట మహేందర్ యాదవ్ గారిని శాలువాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేసిన కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ నాయకోటి పవన్ కుమార్,ఈ సందర్భంగా శ్రీ తోట మహేందర్ యాదవ్ గారికి అభినందనలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి మరింత సమర్థవంతంగా సేవలందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ బీజేపీ అధ్యక్షులు శ్రీ మంచి రాజేష్ కుమార్, జిల్లా కార్యదర్శి శ్రీ వగ్గుల సుందర్ నారాయణ,క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

# సంపులో మహిళ మృతదేహం

**-మూడు రోజుల క్రితం మిస్సింగ్ కేసు నమోదు - హైదరాబాద్ కమిషనరేట్ మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంఘటన**



రంగారెడ్డి జిల్లా, ఆగస్టు 21 (వన్‌నేషన్): నాదర్‌గుల్ ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న ఇంటి నిర్మాణంలో ఉన్న స్థలంలోని నీటి సంపులో మహిళ మృతదేహం లభించిన సంఘటన మీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. డిండికి చెందిన కలమ్మ (60)గా మృతురాలిని గుర్తించారు. నాదర్‌గుల్‌లో నివాసం ఉంటున్న కలమ్మ.. ప్రధాన రహదారిపై ఉన్న పంచజన్య ప్రైవేట్ పాఠశాలలో మూడు నెలలుగా ఆయాగా పనిచేస్తోంది. ఈ నెల 18న ఆమె కనిపించకపోవడంతో కుమార్తె గాయత్రి మీర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. కలమ్మ ఆచూకీ కోసం కుటుంబసభ్యులు గాలిస్తుండగా.. ఆమె అల్లుడికి అనుమానం వచ్చింది. ఈరోజు ఉదయం పాఠశాల చుట్టుపక్కల ప్రాంతంలో వెతకగా.. నిర్మాణం మధ్యలో వదిలేసిన నీటి సంపులో మూటలాగా కనిపించిన వస్తువు కనిపించింది. పరిశీలించగా కలమ్మ మృతదేహంగా గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. గుర్తుతెలియని వ్యక్తి కలమ్మను తీసుకెళ్తున్న దృశ్యాలు సీసీ కెమెరాల్లో నమోదైనట్లు సమాచారం. ఆమెను నిర్మాణంలో ఉన్న ప్రాంతంలో హత్య చేసి.. అనంతరం మృతదేహాన్ని సంపులో పడేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. సీసీ కెమెరాల ఫుటేజీల ఆధారంగా అనుమానితుడి కోసం గాలిస్తున్నారు. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# సికింద్రాబాద్‌లో శ్రీమాత ఆరోగ్య ధామం రెండో శాఖ ప్రారంభం



హైదరాబాద్, ఆగస్టు 21 (వన్‌నేషన్): తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ రవికుమార్, శ్రీమాత ఆరోగ్య ధామం -- మల్టీ స్పెషాలిటీ ఆయుర్వేద హాస్పిటల్స్ తన రెండో శాఖను సికింద్రాబాద్‌లో ఈరోజు ఉదయం 10:30 గంటలకు ఘనంగా ప్రారంభించింది. ప్రజలకు ప్రామాణికమైన ఆయుర్వేద వైద్యం, సంపూర్ణ ఆరోగ్య సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ కొత్త శాఖను ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖులు, వైద్యులు, శ్రేయోభిలాషులు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ కమ్యూనిటీ సభ్యులు తదితరులు హాజరయ్యారు. శ్రీమాత ఆరోగ్య ధామం తన ప్రయాణాన్ని దాదాపు తొమ్మిది సంవత్సరాల క్రితం గచ్చిబౌలిలో ప్రారంభించింది. ప్రామాణిక ఆయుర్వేద వైద్యంతో పాటు శారీరక, మానసిక మరియు భావోద్వేగ ఆరోగ్యాన్ని సమగ్రంగా చూసే విధానంతో సేవలను అందిస్తూ వచ్చింది. వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా వైద్యం అందించడం ద్వారా అనేక మంది రోగులు మరియు కుటుంబాల విశ్వాసాన్ని సంస్థ సంపాదించుకుంది. సికింద్రాబాద్ మరియు పరిసర ప్రాంతాల ప్రజల నుంచి నాణ్యమైన ఆయుర్వేద వైద్యం తమకు సమీపంలో అందుబాటులో ఉండాలనే డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో ఈ రెండో శాఖను ఏర్పాటు చేశారు. కొత్త కేంద్రంలో ఆయుర్వేద వైద్య సంప్రదింపులు, పంచకర్మ చికిత్సలు, ప్రత్యేక ఆయుర్వేద చికిత్సలు, జీవనశైలి మార్గదర్శకత్వం, యోగా మరియు సమగ్ర ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంటాయి. ప్రతి రోగికి వ్యక్తిగత శ్రద్ధతో సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు.

ఈ సందర్భంగా శ్రీమాత ఆరోగ్య ధామం యాజమాన్యం మాట్లాడుతూ: "ఈ రెండో శాఖ ప్రారంభం కేవలం మా ఆసుపత్రి విస్తరణ మాత్రమే కాదు. మా సేవలను సికింద్రాబాద్ ప్రాంతానికి తీసుకురావాలని ఎన్నో సంవత్సరాలుగా కోరుతున్న మా సమాజంలోని అనేక మంది సభ్యుల ఆకాంక్షకు ఇది నెరవేర్పు. గత సంవత్సరాల్లో మాకు లభించిన ప్రేమ, విశ్వాసం, ప్రోత్సాహం మరియు ఆశీర్వాదాలే ఈ ముందడుగు వేయడానికి మాకు ధైర్యాన్ని ఇచ్చాయి. ప్రామాణిక ఆయుర్వేదం మరియు మానవీయమైన, సమగ్ర ఆరోగ్య సేవల ద్వారా సమాజానికి సేవ చేయాలనే మా నిబద్ధత కొనసాగుతుంది."

ఈ ప్రయాణంలో నిరంతరం ప్రేరణ, ప్రోత్సాహం మరియు ఆశీర్వాదాలు అందించిన శ్రీ శ్రీ రవిశంకర్ గురూజీ, ఆర్ట్ ఆఫ్ లివింగ్ కమ్యూనిటీ, రోగులు, వైద్యులు, శ్రేయోభిలాషులు మరియు మద్దతుదారులకు యాజమాన్యం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. సికింద్రాబాద్ శాఖ ప్రారంభంతో మరింత విస్తృత ప్రజానీకానికి ప్రామాణిక ఆయుర్వేద వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, నివారణాత్మక ఆరోగ్య సంరక్షణ, చికిత్స మరియు దీర్ఘకాలిక ఆరోగ్యానికి ఆయుర్వేదాన్ని సమగ్ర విధానంగా ప్రోత్సహించడమే శ్రీమాత ఆరోగ్య ధామం లక్ష్యంగా పెట్టుకుంది.

### శ్రీమాత ఆరోగ్య ధామం గురించి

శ్రీమాత ఆరోగ్య ధామం -- మల్టీ స్పెషాలిటీ ఆయుర్వేద హాస్పిటల్స్, హైదరాబాద్‌లో ఆయుర్వేదం, పంచకర్మ, యోగా మరియు సమగ్ర ఆరోగ్య సేవలను అందిస్తోంది. గచ్చిబౌలి అనంతరం సికింద్రాబాద్‌లో రెండో శాఖను ప్రారంభించడంతో సమాజానికి ప్రామాణికమైన, మానవీయమైన మరియు సమగ్ర ఆయుర్వేద వైద్య సేవలను అందించాలనే తన లక్ష్యాన్ని మరింత విస్తరిస్తోంది.

# సోమాజిగూడలో మలబార్ గోల్డ్ & డైమండ్స్ పునరుద్ధరించిన షోరూమ్ ప్రారంభం

(1వ పేజీ తరువాయి)



ఫ్యాషన్ ట్రెండ్లకు అనుగుణమైన ఆధునిక డిజైన్లను కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు. ఒకే చోట విభిన్న కలెక్షన్లువివాహాలు, పండుగలు, ప్రత్యేక వేడుకలు, రోజువారీ వినియోగం ఇలా విభిన్న సందర్భాలకు అనుగుణంగా ఆభరణాలను ఎంచుకునే అవకాశం వినియోగదారులకు కల్పించినట్లు సంస్థ తెలిపింది. బంగారం, వజ్రాలు, ప్లాటినం, రత్నాలు, వెండి ఆభరణాల్లో వివిధ డిజైన్లను ఒకే వేదికపై అందుబాటులో ఉంచడం ద్వారా షాపింగ్ అనుభవాన్ని మరింత సౌకర్యవంతంగా తీర్చిదిద్దినట్లు పేర్కొంది. పునరుద్ధరించిన షోరూమ్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని రత్నాలు, అన్‌కట్ ఆభరణాలపై వాల్యూ యాడిషన్‌పై 25 శాతం వరకు తగ్గింపు అందిస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. ఈ ప్రత్యేక ఆఫర్ సెప్టెంబర్ 14, 2026 వరకు అందుబాటులో ఉంటుందని తెలిపింది. ప్రారంభోత్సవ కాలంలో విస్తృతమైన ఆభరణాల కలెక్షన్లు ప్రత్యేక విలువతో కొనుగోలు చేసే అవకాశం వినియోగదారులకు లభించనుంది.'విశ్వాసం.. పారదర్శకతే మా బలం'

ఈ సందర్భంగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహమ్మద్ మాట్లాడుతూ హైదరాబాద్ మలబార్ గోల్డ్ & డైమండ్స్‌కు ముఖ్యమైన మార్కెట్ అని అన్నారు. నగర ప్రజలకు ఆభరణాలతో బలమైన సాంస్కృతిక అనుబంధం ఉండటంతో పాటు, సమకాలీన డిజైన్లు, మారుతున్న జ్యువెలరీ ట్రెండ్లను కూడా వారు స్వీకరిస్తున్నారని పేర్కొన్నారు.సోమాజిగూడ షోరూమ్ పునరుద్ధరణ ద్వారా వినియోగదారులకు మరింత విస్తృతమైన, ఆధునికమైన, వారి అవసరాలకు అనుగుణమైన కలెక్షన్లను అందించాలన్న తమ నిబద్ధతను చాటుతున్నామని తెలిపారు. వినియోగదారులకు పారదర్శక ధరలు, ఉత్పత్తులకు సంబంధించిన స్పష్టమైన వివరాలు, జీవితకాల మెయింటెనెన్స్ సపోర్ట్, బైబ్యాక్ పాలసీలు వంటి సేవలను అందిస్తున్నట్లు పేర్కొంది. అదేవిధంగా 100 శాతం హెచ్ యు డి-హాల్‌మార్క్‌డ్ గోల్డ్ జ్యువెలరీ, సర్టిఫైడ్ డైమండ్స్, ఒక సంవత్సరం కాంప్లిమెంటరీ ఇన్సూరెన్స్, ఫెయిర్-వాల్యూ ఎక్స్ఛేంజ్ వంటి ప్రయోజనాలను అందించడం ద్వారా ఆభరణాల కొనుగోలులో వినియోగదారులకు మరింత నమ్మకం కల్పించడమే లక్ష్యమని తెలిపింది.హైదరాబాద్‌లో మరింత బలోపేతమైన ఉనికిసోమాజిగూడ షోరూమ్ పునరుద్ధరణతో హైదరాబాద్‌లో మలబార్ గోల్డ్ & డైమండ్స్‌తనరిటైల్‌ఉనికినిమరింతబలోపేతంచేసుకుంది. మారుతున్న వినియోగదారులఅభిరుచులు, కొత్త తరాల ఫ్యాషన్ అవసరాలు, సంప్రదాయ ఆభరణాలపై ఉన్న ఆసక్తిని సమన్వయం చేస్తూ విస్తృత కలెక్షన్లను అందుబాటులోకి తీసుకురావడంపై సంస్థ దృష్టి సారించింది.నాణ్యత, పారదర్శకత, విశ్వాసం, బాధ్యతాయుతమైన రిటైల్ విధానాలను కొనసాగిస్తూ హైదరాబాద్ వినియోగదారులతో దీర్ఘకాలిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడమే తమ లక్ష్యమని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# అమల అక్కినేని చేతుల మీదుగా హైదరాబాద్‌లో 'పింక్ గులాబ్

**-- ది హెరిటేజ్ ఎడిట్' ప్రారంభం - క్రాఫ్ట్స్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ లో ఆగస్టు 21, 22 తేదీల్లో భారతీయ చేనేతలు, సంప్రదాయ కళలు, హస్తకళల ప్రదర్శన**





**26 ఏళ్ల విద్యారంగ ప్రస్థానం అనంతరం కొత్త ప్రయాణం**

హైదరాబాద్, ఆగస్టు 21 (వన్‌నేషన్): భారతదేశ సంప్రదాయ చేనేతలు, వస్త్ర కళలు, హస్తకళలు, కళాకారుల నైపుణ్యాన్ని ప్రతిబింబించే ప్రత్యేక ప్రదర్శన 'పింక్ గులాబ్ -- ది హెరిటేజ్ ఎడిట్' హైదరాబాద్‌లో తొలిసారిగా నిర్వహిస్తున్నారు. ఈ ప్రదర్శనను ప్రముఖ నటి, సామాజిక వ్యాపారవేత్త, పర్యావరణవేత్త అమల అక్కినేని ప్రారంభించారు.

ఆగస్టు 21, 22 తేదీల్లో హైదరాబాద్‌లోని క్రాఫ్ట్స్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ లో ఈ రెండు రోజుల ప్రదర్శన జరగనుంది. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సంప్రదాయ చేనేతలు, హ్యాండ్ ఎంబ్రాయిడరీ, సిల్క్ వస్త్రాలు, కళాత్మక ఉత్పత్తులు, హస్తకళా వస్తువులు ఇందులో కొలువుదీరనున్నాయి.

ఈ సందర్భంగా అమల అక్కినేని మాట్లాడుతూ.. భారతీయ హస్తకళల్లో తరతరాలుగా వస్తున్న జ్ఞానం, సంస్కృతి, సంప్రదాయాల కథలు దాగి ఉన్నాయని అన్నారు. 'పింక్ గులాబ్ -- ది హెరిటేజ్ ఎడిట్' వంటి కార్యక్రమాలు సంప్రదాయ కళలను నేటి తరానికి చేరువ చేయడంతో పాటు కళాకారులను ప్రోత్సహించేందుకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

"మన హస్తకళలు తరతరాల జ్ఞానం, కథలు, సాంస్కృతిక వారసత్వాన్ని మోసుకొస్తున్నాయి. ఈ సంప్రదాయాలను ప్రజలకు పరిచయం చేయడంతో పాటు కళాకారులకు మద్దతు అందించే వేదికగా పింక్ గులాబ్ నిలవడం అభినందనీయం. మన వారసత్వాన్ని కాపాడటం అంటే కేవలం గతాన్ని సంరక్షించడం కాదు.. ఈ అద్భుతమైన కళా నైపుణ్యాలు, కళాకారుల జీవనోపాధి భవిష్యత్ తరాలకు కొనసాగించేలా చూడటం కూడా"లిలి అని అమల అక్కినేని అన్నారు.

'పింక్ గులాబ్'ను మోహువా ఛటర్జీ స్థాపించి, క్యూరేట్ చేస్తున్నారు. చేనేతలు, వస్త్రాలు, భారతీయ హస్తకళలపై తనకున్న అభిరుచితో ఆమె ఈ కొత్త ప్రయాణాన్ని ప్రారంభించారు. భారతీయ సంప్రదాయ కళలను కేవలం భద్రపరచడం కాకుండా.. వాటిని నేటి జీవనశైలిలో భాగం చేసి, ధరించి, ఆస్వాదించేలా చేయాలన్నదే తన లక్ష్యమని ఆమె తెలిపారు.

దేశవ్యాప్తంగా ఉన్న స్వతంత్ర డిజైనర్లు, నేత కార్మికులు, కళాకారులు, స్వదేశీ బ్రాండ్లను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, వారి ప్రత్యేకత, నైపుణ్యం, కళా సంప్రదాయాలను ప్రజలకు పరిచయం చేస్తున్నారు.

"మన వారసత్వానికి సమకాలీన రూపాన్ని అందించే వేదికగా పింక్ గులాబ్‌ను తీర్చిదిద్దాలన్నదే నా ప్రయత్నం. ప్రతి నేత, ప్రతి కుట్టు, ప్రతి చేతితో తయారైన వస్తువు వెనుక ఒక కళాకారుడి ప్రతిభ, ఒక సంప్రదాయం ఉంటుంది. ముఖ్యంగా ప్రామాణికత, అర్థవంతమైన డిజైన్‌ను కోరుకునే నేటి తరం ప్రజలకు ఈ కథలను చేరువ చేయాలనేదే నా లక్ష్యం" అని పింక్ గులాబ్ వ్యవస్థాపకురాలు, క్యూరేటర్ మోహువా ఛటర్జీ తెలిపారు.

హైదరాబాద్‌లో తొలిసారిగా నిర్వహిస్తున్న 'ది హెరిటేజ్ ఎడిట్' ద్వారా భారతీయ కళలు, చేనేతలు, హస్తకళల వైవిధ్యాన్ని నగరవాసులకు పరిచయం చేయడంతో పాటు, సంప్రదాయాన్ని ఆధునిక డిజైన్‌తో మేళవించే ప్రత్యేక అనుభూతిని అందించనున్నారు.

### ప్రదర్శన వివరాలు

పేరు:లి పింక్ గులాబ్ -- ది హెరిటేజ్ ఎడిట్. తేదీలు: ఆగస్టు 21, 22, 2026. వేదిక: క్రాఫ్ట్స్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ, హైదరాబాద్ ప్రత్యేకతలు: భారతీయ చేనేతలు । సంప్రదాయ కళలు । హస్తకళలు । హ్యాండ్ ఎంబ్రాయిడరీ । కళాకారుల ప్రత్యేక ఉత్పత్తులు.

# భారత ఆర్థిక ప్రగతిలో ఎంఎస్ఎంఈల పాత్ర కీలకం



**- వ్యాపార నిరంతరతకు ఆరోగ్య బీమా ఎంతో అవసరం: స్టార్ హెల్త్ బిజినెస్ హెడ్ శ్రీనివాస్ కేజీబీ**

హైదరాబాద్, ఆగస్టు 21 (వన్‌నేషన్): భారతదేశ ఆర్థిక అభివృద్ధిలో పెద్ద సంస్థలతో పాటు లక్షలాది మంది పారిశ్రామికవేత్తలు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, వృత్తి నిపుణులు, ఉద్యోగ కుటుంబాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఏపీ, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ బిజినెస్ హెడ్ శ్రీనివాస్ కేజీబీ అన్నారు. హైదరాబాద్ వేదికగా నిర్వహించిన 'లీడర్స్ ఆఫ్ టుమారో - ఎమర్జింగ్ బిజినెస్, ది ఇండియా అడ్వాంటేజ్' కార్యక్రమంలో ప్యానెలిస్ట్‌గా పాల్గొన్న ఆయన భారతదేశ వృద్ధి అవకాశాలు, ఎంఎస్ఎంఈ రంగం ప్రాధాన్యత, ఆరోగ్య రక్షణ అవసరాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. భారతదేశ అభివృద్ధి కథను కేవలం భారీ కార్పొరేట్ సంస్థలు మాత్రమే ముందుకు తీసుకెళ్లడం లేదని, దేశవ్యాప్తంగా ప్రతిరోజూ తమ వ్యాపారాలను



నిర్మించుకుంటూ, ఉద్యోగాలను కల్పిస్తూ, ఆర్థిక వ్యవస్థకు తోడ్పడుతున్న లక్షలాది మంది చిన్న, మధ్య తరహా వ్యాపారవేత్తలే ఈ ప్రగతికి బలమైన ఆధారమని శ్రీనివాస్ కేజీబీ పేర్కొన్నారు.ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఎంఎస్ఎంఈలుదేశ ఆర్థిక వ్యవస్థలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు కీలకమైన స్థానాన్ని కలిగి ఉన్నాయని ఆయన తెలిపారు. వ్యాపార అభివృద్ధి, ఉపాధి కల్పన, పారిశ్రామికవేత్తలకు అవకాశాలు, స్థానిక ఆర్థిక కార్యకలాపాల విస్తరణలో ఎంఎస్ఎంఈల పాత్ర ఎంతో ముఖ్యమన్నారు. ఈ రంగం దేశ స్థూల దేశీయోత్పత్తిలో సుమారు 30 శాతం వరకు వాటాను కలిగి ఉండటంతో, ఈ రంగంలో పనిచేస్తున్న వ్యక్తుల ఆరోగ్య, ఆర్థిక సంక్షేమం దేశ ప్రగతితో నేరుగా ముడిపడి ఉందని వివరించారు.

చిన్న వ్యాపారాలు విస్తరిస్తున్న కొద్దీ ఉద్యోగులు, ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

Printed, Published and Owned by K.YOUVARAJ Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: K.YOUVARAJ, RNI No. APTEL/2010/33523, E-mail: onenation014@gmail.com.